క్లుప్తంగా

ఘనంగా కరప ధనమ్మ తీర్థం



అమ్మవారిని దర్శించి పూజలు చేస్తున్న భక్తులు

కరప: గ్రామంలోని అగ్నికుల క్షత్రియుల కుల దేవత ధనమ్మతల్లి తీర్థం ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో వారం రోజుల ముందు నుంచి అమ్మవారి ప్రతిరూపమైన గరగలను ఊరేగించారు. శనివారం రాత్రి గరగ నృత్యాలు, గారడీ, డప్పువాయిద్యాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో జాతర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏటా చైత్రమాసంలో పౌర్ణమి వెళ్లిన తర్వాత వచ్చే ఆదివారం అగ్నికుల క్షత్రియులు ధనమ్మతల్లి తీర్థాన్ని నిర్వహిస్తారు. ఈ తీర్థం ఏర్పాట్లను ఆలయకమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

ముస్లింలకు న్యాయం చేసేందుకే వక్ఫ్ చట్టం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

బోట్‌క్లబ్: దశాబ్దాలుగా పేద ముస్లింలు, ముస్లిం మహిళలు, యువతకు జరుగుతున్న అన్యాయాన్ని సరిచేయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వక్ఫ్ చట్టం తీసుకొచ్చారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దిరెడ్డి రవికిరణ్ అన్నారు. వక్ఫ్ చట్టం 2025 మీద ముస్లింలకు ఉన్న అపోహలను తొలగించడానికి బీజేపీ రూపొందించిన కరపత్రాలను ఆదివారం స్థానిక బీజేపీ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ కరపత్రాలను బీజేపీ నాయకులు ఇంటింటికీ పంపిణీ చేస్తామన్నారు. వక్ఫ్ ఆస్తుల ద్వారా వచ్చే సంపదని పేద ముస్లింల వైద్యానికి, విద్యకి, ముస్లిం వితంతువుల పోషణకు, ముస్లిం యువత ఉపాధి కోసం ఖర్చు చేస్తారన్నారు. ఇన్ని రోజులు కొందరు వారి స్వప్రయోజనాల కోసం వాడుకొన్నారన్నారు. ఈ దోపిడీని అరికట్టేందుకు ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. ఈ చట్టంపై అన్ని వర్గాల్లోను ఉన్న అపోహలను తొలగించేందుకు బీజేపీ జాతీయ నాయకత్వం కరపత్రాలతో ప్రచారం చేపట్టిందన్నారు. రెండు వారాల పాటు మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, జిల్లా వక్ఫ్ కన్వీనర్ గండి కొండలరావు, కో కన్వీనర్ కొల్లా శ్రీనివాసరావు, పెండెం శ్రీదేవి, జిల్లా ట్రెజరర్ చోడిశెట్టి రమేష్, తుమ్మలపల్లి నాని, గౌతు చిన్న పాల్గొన్నారు.

కాకినాడ అధికారుల ఫోన్ నెంబర్లు

మున్సిపల్ అధికారులు	
కమిషనర్	9100945696
అదనపు కమిషనర్	9849907096
డిప్యూటీ కమిషనర్	9949921555
ఏసీపీ	9989743049
ఎంహెచ్‌వో	9949432320
ఎస్ఈ	9959988639
మేనేజర్	7093519888
టీపీఆర్వో	9701385284
అకౌంట్ ఆఫీసర్	9849907084
సిటీ మిషన్ మేనేజర్	7901610084
పంచాయతీ అధికారుల ఫోన్ నెంబర్లు	
డివిజనల్ పంచాయతీ ఆధికారి	9849903188
ఫుడ్ ఇన్‌స్పెక్టర్	9494297564
ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ	9100121109
జిల్లా వ్యవసాయశాఖాధికారి	8331056483
దేవదాయశాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్	9290145126
గృహ నిర్మాణశాఖ డీఈ	7093930577
పశుసంవర్ధకశాఖ జేడీ	9989932835
డీసీసీబీ జీయం	8341208227
జిల్లా సహకారశాఖ అధికారి	9100109168
జీజీహెచ్‌లో ముఖ్యమైన ఫోన్ నంబర్లు	
సూపరింటెండెంట్	98499 03870, 0884 2302001
సీఎస్ ఆర్ఎంవో	98499 03871
డీసీఎస్ ఆర్ఎంవో	98499 03871
ఆర్ఎంవో	0884 2302003
డిప్యూటీ కలెక్టర్, అడ్మినిస్ట్రేటర్	0884 2302002
అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)	98499 03873, 0884 2302004
పోలీస్ అవుట్‌పోస్ట్	83329 57924
అత్యవసర విభాగం	0884 2302021
బ్లడ్ బ్యాంక్	0884 2302009
మెడికల్ రికార్డ్స్ సెక్షన్ (ఎంఆర్‌డీ)	0884 2302018

కరప మండల అధికారుల ఫోన్‌నంబర్లు

ఎంపీడీఓ	9346790319
తహసీల్దార్	9849903908
ఈఓ పీఆర్ ఆర్డీ	9849352293
మండల ఇంజనీరింగ్ అధికారి	8886865417
మండల వ్యవసాయాధికారి	8331056589
ఎంఈఓ-1	8008293994
ఎంఈఓ-2	8919940656
హౌసింగ్ ఏఈఈ	7093930450
ఉపాధిపథకం ఏపీఓ	7093998259
వెలుగు ఏపీఓం	9959989273
ఎలక్ట్రికల్ ఏఈ	9440812638
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ	9603007219
ఇరిగేషన్ ఏఈఈ	9704651826
డ్రెయినేజీశాఖ ఏఈఈ	9963744219

కూల్ కూల్‌గా..

- పెరుగుతున్న శీతల పానీయాల దుకాణాలు
- సీజనల్ వ్యాపారంతో ఎన్నో కుటుంబాలకు జీవనోపాధి
- పల్లెల నుంచి పట్టణాలకు వలసలు



ఎన్ఎఫ్‌సీఎల్ రోడ్డులోని చెరకు రసం తాగుతున్న ప్రజలు

బోట్‌క్లబ్: ఎండ మండిపోతోంది. బయటకు వెళితే గొంతు ఎండిపోతుంది. దీంతో దాహం తీర్చుకొనేందుకు ప్రజలు కూల్ కూల్‌గా ఉండే పానీయాలను ఆశ్రయిస్తున్నారు. దీంతో ఈ శీతల పానీయాలకు గిరాకీ పెరుగుతోంది. గత వారం రోజులుగా ఎండలు విపరీతంగా ఉండడంతో దీనికి అనుగుణంగానే నగరంలో స్థానిక సర్పవరం జంక్షన్, బోట్‌క్లబ్ పార్కు, నాగమల్లితోట జంక్షన్, జేఎన్‌టీయూకే, భానుగుడి, బాలాజీచెరువు, జగన్నాథపురం, జేడీ్ప సెంటర్ ఇలా ఎక్కడ పడితే అక్కడ శీతల పానీయాలు దుకాణాలు కనిపిస్తున్నాయి. పలు సెంటర్లలో ఐస్‌క్రీం, తాటి ముంజులు, కొబ్బరి బొండాలు, బొప్పాయి, చెరకు రసం, పుచ్చకాయలు దుకాణాలు వెలిశాయి. మార్కెట్‌లో దొరికే వివిధ రకాల రుచులతో కూడి ఫ్లేవర్లతో ఫ్రూట్ సలాడ్‌లను కూడా తయారు చేస్తున్నారు. ఆరెంజ్, నిమ్మ, మిక్స్‌డ్ ఫ్రూట్ తదితర సలాడ్‌లు గ్లాసును రూ.20 వరకూ విక్రయిస్తున్నారు. చెరుకురసం నిమ్మసోడా బండ్లు ఎక్కడ చూసిన కనిస్తున్నాయి. నిమ్మకాయ మసాలా సోడా, నిమ్మకాయ సోడా, అల్లంతో చెరుకు రసం, నిమ్మకాయ చెరుకు రసం ఇలా రకరకాలుగా శీతల పానీయాలు విక్రయిస్తున్నారు. ఇవి గ్లాసు రూ.20, రూ.30 వరకూ అమ్ముతున్నారు. స్థానిక కుళాయిచెరువు ఎదురుగా ఉన్న పలు ఐస్‌క్రీం పార్లర్లు కిటకిటలాడతున్నాయి. రకరకాల ఫ్లేవర్లతో ఐస్‌క్రీం విక్రయిస్తున్నారు. ఒక్కో ఐస్‌క్రీం రూ.20 నుంచి రూ.80 వరకూ ఉంది.

ఎంతో మందికి ఉపాధి

వేసవిలో శీతల పానీయాల దుకాణాలు ఏర్పాటు చేసి వందలాది మంది జీవనోపాధి పొందుతున్నారు. సాధారణంగా ఎక్కువ మంది కూలి పనులు, ఆటోలు నడపడం, కూరగాయలు అమ్మడం వంటి పనులు చేసేవారు. వేసవి వచ్చే సరికి శీతల పానీయాలు దుకాణాలు నడుపుతున్నారు. కేవలం రూ.పది వేలు పెట్టుబడితో జీవనోపాధి పొందుతున్నారు.



రాజేశ్వరీనగర్‌లో పుచ్చకాయలు తింటున్న ప్రజలు

80కి పెరిగిన కొబ్బరి బొండం దుకాణాలు

వేసవిలో శీతల పానీయాలు కంటే కొబ్బరి బొండం తాగడం ఎంతో మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. దీంతో కొబ్బరి బొండాల దుకాణాలు నగరంలో రోజురోజుకీ పెరుగుతున్నాయి. ప్రస్తుతం 80కిపైగా ఉన్నాయి. ఒక్కో బొండం రూ.25 ఉండేది. ప్రస్తుతం రూ.35కి చేరాయి.

ఏడేళ్లుగా ఈ పనే చేస్తున్నా..



మాది పిఠాపురం గత ఏడు సంవత్సరాలుగా వేసవిలో చెరకు రసం విక్రయిస్తున్నారు. గత పది రోజులుగా ఎండలు విపరీతంగా ఉండడంతో వ్యాపారం ఊపందుకుంది. అన్ని ఖర్చులు పోను రూ. రూ.700 నుంచి రూ.900 వరకూ మిగులుతుంది.

– గుర్రుర్తి రమణ, చెరుకురసం విక్రయదారుడు

మంచి గిరాకీ ఉంది



ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉండడంతో ప్రతి ఫ్రూట్ జ్యూస్‌కు గిరాకీ ఉంది. నాతోపాటు ఒక పనివాడు ఇక్కడ పని చేస్తున్నాడు. ప్రతి రోజు పెట్టుబడి పోను 500కి పైగా లాభం వస్తుంది. ఎండా కాలం పోయిందంటే జ్యూస్ సెంటర్ మూసివేస్తాను.

– కోటపురెడ్డి రాజు, ఫ్రూట్ జ్యూస్ విక్రయదారుడు

నూకాలమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు



కాండ్రకోట నూకాలమ్మ అమ్మవారు

పెద్దాపురం: కాండ్రకోట నూకాలమ్మ అమ్మవారి దర్శనానికి మూడో ఆదివారం భక్తులు పోటెత్తారు. కొత్త అమవాస్య మాసాన్ని పురస్కరించుకుని సుమారు 45 రోజుల పాటు నిర్వహించే జాతర మహోత్సవాల్లో భాగంగా ఆలయ ఈఓ ఆర్.సౌజన్య, ఉత్సవ ప్రత్యేకాధికారి వడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలతో తరలిరావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. పెద్దాపురం సీఐ విజయ్‌శంకర్ పర్యవేక్షణలో ఎస్ఐ మౌనిక ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తు కల్పించారు. సుమారు వేల సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పలు స్వచ్ఛంద సంస్థలు భక్తులకు మజ్జిగ, పాలు పంపిణీ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

క్రైస్తవ విశ్వాసానికి పునాది ఈస్టర్



నడకుదురు బిలీవర్స్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న బిషప్ రాజ్‌కుమార్



యండమూరు చర్చిలో పేదలకు దుస్తులు అందజేస్తున్న పాస్టర్ సూర్యప్రకాష్



రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో కేక్ కటింగ్ చేస్తున్న క్రైస్తవులు

కాకినాడ రూరల్: క్రైస్తవులు విశ్వాసానికి పునాదిగా ఈస్టరు నిలుస్తుందని, ఏసుక్రీస్తు మరణించిన మూడో రోజున సమాధి నుంచి లేచి రావడం చారిత్రాత్మకమని డాక్టరు సువర్ణరాజు పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీస్తు పునరుత్థారణ దినోత్సవం ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా డాక్టరు సువర్ణరాజు, అడబాల రత్నప్రసాద్, యనమల రామం, డాక్టరు శిరీష, సత్యనారాయణ తదితరులు పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం క్రైస్తవ భక్తులకు భోజనం ప్యాకెట్లు అందజేశారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్ పండగ

కరప: గ్రామాల్లోని చర్చిలలో ఆదివారం ఈస్టర్ పండగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పాస్టర్లు, ఏసు ప్రభువు భక్తులు తెల్లవారుజామున చీకటి ఉండగానే సమాధులను దర్శించి, సమాధులను పూలతో అలంకరించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చిల్లో పునరుత్థాన కీర్తనలు ఆలాపించారు. కరపలోని జీసస్ హౌస్ ప్రేయర్ మందిరంలో పాస్టర్ కె.అబ్రహాం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలం వేళంగిలోని క్రైస్ట్ చాపల్ చర్చిలో ఏర్పాటు చేసిన యేసు పునరుత్థాన సభలో పాస్టర్, రెవరెండ్ పి.సత్యప్రసాద్‌బాబు ప్రసంగిస్తూ పునరుత్థాన సందేశం వినిపించారు. నడకుదురులోని క్రైస్ట్ బిలీవర్స్ చర్చిలో మండల పాస్టర్స్ యునైటెడ్ ఫెలోషిప్ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ సీఓఐసీసీ బిషప్ మేడపాటి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈస్టర్ ఆరాధన ఘనంగా నిర్వహించారు. సీనియర్ పాస్టర్ మేడపాటి కృపావరం పాల్గొన్నారు. యండమూరు గాస్పెల్‌బాప్టిస్ట్ చర్చిలో 200 మంది పేదలకు దుస్తులు పాస్టర్ పంపిణీ చేశారు. వివిధ గ్రామాల్లోని చర్చిల్లో మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు పి.సత్యప్రసాద్, సెక్రటరీ డాక్టర్ పి.శామ్యూల్‌రాజు, ట్రెజరర్ ప్రతాప్‌కుమార్, వైస్‌ప్రెసిడెంట్ డాక్టర్ డి.ఏసురత్నం, జాయింట్ సెక్రటరీ భరత్‌కుమార్, కె.శేఖట్‌మోజెస్, జె.పాల్‌ప్రసాద్, జిల్లా వైస్‌ప్రెసిడెంట్ ఐ.జాన్‌సూర్యప్రకాష్, చైర్మన్ డాక్టర్ స్టీఫెన్‌బాబు, పీవీ ఇమ్మాన్యుయేల్ తదితరలు ప్రార్థనలు చేశారు.

గ్రంథాలయాలు సరస్వతీ నిలయాలు

- కేంద్ర సాహిత్య పురస్కార గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ



సదస్సులో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

బోట్‌క్లబ్: గ్రంథాలయాలు అంటే విజ్ఞాన భాండాగారాలని, ఒకప్పుడు సరస్వతి నిలయాలుగా ఉండేవని కేంద్ర సాహిత్య పురస్కార గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక, ఐడియల్ కళాశాలల ఆధ్వర్యంలో ఆదివారం గ్రంథాలయాల ఆవశ్యకతపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల పన్నును వసూలు చేసినా ఇతర శాఖలకు మళ్లించడం, వసూళ్లపై దృష్టి పెట్టకపోవడంతో గ్రంథాలయాల లక్ష్యం నీరుగారుతున్నాయన్నారు. ప్రస్తుతం కనీస మౌలిక సదుపాయాలు లేక వెలవెలబోతున్నాయన్నారు. గ్రంథాలయాల నుంచి వసూలు చేస్తున్న పన్నును వాటి అభివృద్ధికే ఖర్చు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కన్వీనర్ వల్లూరి శివప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో గ్రంథాలయ ఉద్యమం ఎంతో చైతన్యవంతుల్ని చేసిందన్నారు. పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, ఇంటి పన్నుతో పాటు గ్రంథాలయ పన్నును వసూలు చేసినా వాటి అభివృద్ధికి కేటాయించకపోవడంతో బాధాకరమన్నారు. సమస్య పరిష్కారానికి ఈనెల 27న విజయవాడలో ఏర్పాటు చేసిన మేధావుల సదస్సులు కవులు రచయితలు పాల్గొని తమ డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో మాకినీడి సూర్య భాస్కర్, అరసం జిల్లా అధ్యక్షులు పి.సుబ్బరాజు, జేఎన్టీయూకే ప్రొఫెసర్ డాక్టర్ ఆలపాటి శ్రీనివాస్, విశ్రాంత డిప్యూటీ లైబ్రేరియన్, ఆంధ్రప్రదేశ్ జిల్లా గ్రంథాలయాల సంస్థల ఉద్యోగుల సంఘ అసోసియేషన్ కార్యదర్శి సలాది సాయిసత్య నారాయణ, మధునాపంతుల సత్యనారాయణ మూర్తి ప్రసంగించారు.

‘ఏకలవ్య’ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ చూపిన కిత్తమూరిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

ప్రత్తిపాడు రూరల్: ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (గురుకులం) ఫలితాల్లో మండలంలోని కిత్తమూరిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన నలగురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని ఎంఈఓ వి.రాజబాబు తెలిపారు. గ్రామానికి చెందిన భూముల రాజేశ్వరి 38వ ర్యాంకు, మాడెం దుర్గా భవాని 208వ ర్యాంకు, లోత అభిరామ్ 233వ ర్యాంకు సాధించారు. మాడెం విజయదుర్గ సంధ్యారాణి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌తో పాటు నవోదయకు ఎంపికైనట్లు తెలిపారు. మెట్టచింత గిరిజన పాఠశాల విద్యార్థి మూర్ల మహివర్మ ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్‌కు ఎంపికయ్యారన్నారు. వీరికి రాజవొమ్మంగి, అడ్డతీగల ఏకలవ్య రెసిడెన్సీయల్‌లో సీట్లు లభించినట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ఎంఈఓ వి.రాజబాబు, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు కోడి శ్రీనివాస్, సీఆర్పీ బాషా, వల్లబాటి వెంకటరాజు, దేవి అభినందించారు.

20 లీటర్ల సారాతో వ్యక్తి అరెస్టు



నిందితుడిని చూపుతున్న పోలీసులు

రౌతులపూడి: మండలంలోని పారుపాకలో సారా తయారు చేస్తున్న సారా బట్టీలపై రౌతులపూడి ఎస్ఐ బి.వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు దాడులు చేశారు. ఈ దాడుల్లో అదే గ్రామానికి చెందిన పల్లా లక్ష్మణ్‌ను 20 లీటర్ల సారాతో పట్టుబడ్డాడని ఎస్ఐ తెలిపారు. నిందితుడి నుంచి సారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. నిందితుడిని తుని జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరుస్తామన్నారు.

విజ్ఞాన భాండాగారం భగవద్గీత



రమణయ్యపేటలో భగవద్గీత ప్రతుల పంపిణీ

కాకినాడ రూరల్: మానవులకు విజ్ఞానాన్ని అందించే భగవద్గీతను వారసత్వ సంపదగా యూనెస్కో గుర్తించడం అభినందనీయమని, భగవద్గీత విజ్ఞాన భాండాగారమని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, కవి డాక్టరు వేదుల శిరీష పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భగవద్గీతలో తత్వం, ఆత్మ తత్వం, జీవనం, గమ్యం, తదితర అంశాలతో జీవితంలో ఎదురయ్యే అనేక సమస్యలకు ఆత్మ విశ్వాసంతో ధర్మబద్ధంగా ఎలా నడుచుకోవాలో తెలిపే మార్గదర్శి అన్నారు. క్రమశిక్షణతో ఉంటే అనుకున్నది సాధించలమని నమ్మకానిచ్చే ఓ మంచి స్నేహితుడు భగవద్గీత అని తెలిపారు. మనిషి జీవితంలో సన్మార్గాన్ని అనుసరించి విలువలతో జీవనాన్ని గడిపేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. డాక్టరు అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ భగవద్గీతలోని అంశాలు విశ్వ మానవ విలువలకు దగ్గరగా ఉండడంతో దానిని ఒక మానవతా గ్రంథంగా భావించాలని కోరారు. అనంతరం భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, న్యాయవాది యనమల రామం, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అవుట్

- అక్రమ లేఅవుట్లను గుర్తించినా కానరాని చర్యలు
- పంచాయతీ, కౌడా మధ్య సమన్వయ లోపం
- అనుమతి లేకుండా పంట కాలువలో తూరలు
- మామూళ్ల మత్తులో అధికారులు



చుట్టు ప్రహరీ ఏర్పాటు చేసిన అనధికార లే అవుట్‌గా గుర్తించిన భూమి

సామర్లకోట: గ్రామాల్లో అక్రమ లేఅవుట్లు వెలుస్తున్నాయి. అక్రమ లేఅవుట్లుగా గుర్తించిన అధికారులు వారిపై ఎటువంటి చర్యలూ తీసుకోకపోవడంతో ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు. అధికారులు మామూళ్ల మత్తులో ఉండడం వల్లనే ఆరోపిస్తున్నారు. పనసపాడులో అనేక అక్రమ లేఅవుట్లు ఉండగా అది కాస్త ఉండూరు పంచాయతీ వరకూ వ్యాపించింది. ఇటువంటి అక్రమ లేఅవుట్‌లో స్థలాలు కొనుగోలు చేసిన వారికి పంచాయతీ ప్లాన్ ఇవ్వకపోవడంతో కొనుగోలుదారులు నష్టపోతున్నారు. గుర్తించిన అక్రమ లేఅవుట్లకు ఎందుకు నోటీసు బోర్డులు ఏర్పాటు చేయడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పంట భూమిని లేఅవుట్‌గా చేసే సమయంలో రెవెన్యూ నుంచి ల్యాండ్ కన్వర్షన్‌కు అనుమతి పొందాలి. కౌడా నిబంధనల ప్రకారం లేఅవుట్ చేయడంతో పాటు 30 అడుగుల రోడ్లను ఏర్పాటు చేయాలి. ఆయా పంచాయతీ పరిధిలో లేఅవుట్ చేసిన సమయంలో పంచాయతీకి 10 శాతం రిజర్వు స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వవలసి ఉంది.



నిబంధనలకు విరుద్ధంగా రోడ్లు

అయితే ఇటువంటి ప్రక్రియలేమీ జరగకుండా ఉండూరు గ్రామంలో అక్రమ లేఅవుట్‌ను గుర్తించినా అధికారులు నిమ్మకు నీరెత్తిన్నట్టు వ్యవహరిస్తున్నారు. అధికారులకు ముడుపులు అందడం వల్లే చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కౌడా శాఖ అధికారులు, పంచాయతీ అధికారుల సమన్వయ లోపం కారణంగా చర్యలు శూన్యమనే విమర్శలు ఉన్నాయి. ఉండూరు శివారు నుంచి పి.వేమవరం వెళ్లె రోడ్డులోని కూడలి ప్రదేశంలో అనధికారికంగా లేఅవుట్ ఏర్పాటు చేసిన పంచాయతీ అధికారులు గానీ, కౌడా అధికారులు గానీ పట్టించుకోవడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే అనధికార లేఅవుట్‌లో నాలుగు ప్లాట్లను విక్రయించారని ఆ ప్రాంత ప్రజలు చెబుతున్నారు. కౌడా నిబంధనల ప్రకారం 30 అడుగుల రోడ్లు ఏర్పాటు చేయవలసి ఉండగా 20 అడుగుల రోడ్లు మాత్రమే ఏర్పాటు చేశారని స్థానికులు చెప్పుతున్నారు.

ఫిర్యాదులు చేసినా చర్యలు శూన్యం

ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు అక్రమ లేవుట్‌పై పంచాయతీ అధికారులకు, డీపీఓకు, కౌడా అధికారులకు ఫిర్యాదులు చేసినా ఎటువంటి చర్యలు లేవనే ఆరోపణలు ఉన్నాయి. పంచాయతీ అధికారులు అనధికార లేఅవుట్‌లో మొక్కుబడిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి చేతులు దులుపుకొన్నారనే విమర్శలు ఉన్నాయి. ఇనుప కమ్మెలతో బోర్డు ఏర్పాటు చేయడంతోపాటు అనధికార లేఆవుట్‌లో రాళ్లు ఎందుకు తీయడం లేదనే ప్రశ్నలు ఉన్నాయి.

అక్రమ లేఅవుట్లపై చర్యలు

ఈ విషయంపై కౌడా శాఖ అధికారి జి. శివరామకృష్ణను వివరణ కోరగా అనధికార లేఅవుట్ విషయం తమ దృష్టికి వచ్చిన వెంటనే లేఅవుట్‌లో రాళ్లు తీసివేసి, గోడను కూల్చి వేయాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలిచ్చామని చెప్పారు. అనధికార లేఅవుట్‌పై పంచాయతీ అధికారులే చర్యలు తీసుకోవాలని చెప్పుతున్నారు. కాగ పంచాయతీ అధికారులు లేఅవుట్‌లపై తమకు ఎటువంటి అధికారం లేదని చెబుతున్నారు. ఇక ఇరిగేషన్ అధికారుల తీరు కూడా అదే విధంగా ఉంది. పంట కాలువలో అనుమతి లేకుండా తూరలు వేసినా చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. పంట కాలువ గట్టు ఆక్రమణ జరిగిందనే ఆరోపణలు ఉన్నాయి.



అనధికార లే అవుట్‌గా ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన పంచాయతీ అధికారులు(పాత చిత్రం)

లే అవుట్లలో రాళ్ల తొలగింపు



లే అవుట్లపై కౌడా అధికారులకు అధికారం ఉండడం వల్ల వారు దగ్గర ఉంటే తమ సిబ్బంది సహాయంతో లేఅవుట్‌లో వేసిన రాళ్లను తొలగిస్తాం. ఇప్పటికే అనధికార లేఅవుట్‌లో స్థలాలు కొనుగోలు చేయవద్దని, స్థలాలు కొంటే పంచాయతీ నుంచి ప్లాన్లు ఇచ్చే అవకాశం లేదని హెచ్చరికతో ఫ్లెక్స్ ఏర్పాటు చేశాం. అయితే ఆ ఫ్లెక్స్‌ను తొలగించారు. ఇనుప బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. లే అవుట్ జరిగిన సమయంలో 10 శాతం రిజర్వు స్థలం పంచాయతీకి ఇవ్వాలి. ఆ స్థలంలో గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి

– బుల్లియ్యకాపు, పంచాయతీ కార్యదర్శి, ఉండూరు

అనధికార లే అవుట్‌గా గుర్తించాం



ఉండూరు పంచాయతీ పరిధిలో ఉన్న లేఅవుట్‌ను అనాధికార లేఅవుట్‌గా గుర్తించాం. ల్యాండ్ కన్వర్షన్ అనుమతి పొందారు. గ్రామ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు లేఅవుట్‌ను పరిశీలించాం. 20 అడుగుల రోడ్లు మాత్రమే ఉన్నాయి. పంట కాలువలో తూరలు ఏర్పాటు చేయడంపై ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. తూరలు వేయడానికి అనుమతి ఇవ్వలేదన్నారు. పంట కాలువపై కల్వర్టుతో శ్లాబ్ వేయడానికి ముందుకు వస్తేనే అనుమతి ఇస్తామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం.

– కొవ్వూరి చంద్రశేఖరరెడ్డి, తహసీల్దార్, సామర్లకోట

వైభవంగా శ్రీకృష్ణుడి విగ్రహ ప్రతిష్ఠ

తాళ్లరేవు: పటవల శివారు కొత్తూరులో పునర్నిర్మించిన ఆలయంలో శ్రీకృష్ణ పరమాత్ముని విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. త్రిదండి శ్రీరంగ రామానుజ జీయర్ స్వామి ఆశీస్సులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 10.54 గంటలకు వినాయక, అయ్యప్పస్వామి వార్ల విగ్రహాలు, శ్రీకృష్ణుని విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు స్వామివారిని దర్శించుకుని పూజలు చేసారు. అనంతరం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. పరిసర ప్రాంతాలకు చెందిన వందలాది మంది భక్తులు తరివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పినపోతు చినకామేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు తణుకు వరలక్ష్మి, శ్రీకృష్ణ ఆలయ కమిటీ ప్రతినిధులు పెద్దిరెడ్డి చంద్రరావు, డేగల జేమ్స్‌బాబు, తణుకు సత్తిబాబు, తణుకు లక్ష్మీ వెంకన్న, యాళ్ల సూర్యభాస్కరరావు, తణుకు సత్యనారాయణ పాల్గొన్నారు.

పారిశుధ్య సమస్యపై నేడు అఖిలపక్షం ధర్నా

యానాం: యానాం పట్టణంలో రెండు నెలలుగా పేరుకుపోయిన చెత్తను తొలగించాలని ప్రజలను రోగాల బారి నుంచి కాపాడాలని డిమాండ్ చేస్తూ ఈనెల 21 సోమవారం స్థానిక ఆర్ఏఓ కార్యాలయం వద్ద వీకేసీ పార్టీ, యానాం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ, పర్యావరణ పరిరక్షణ సమితి, ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు ఆదివారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్ధాని దినేష్, పర్యావరణ పరిరక్షణ సమితి కోఆర్డినేటర్ దుగ్గుదుర్తి అనితశ్రీ, మెల్లం శ్రీను ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి నిర్వహించనున్న ధర్నాలో పట్టణ పరిధిలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు. పుదుచ్చేరి ప్రభుత్వం చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని, డంపింగ్ యార్డుకు స్థలాన్ని కేటాయించాలని వారు కోరారు.